వస్తుతః చిత్రాలకు
వాస్తవికత ప్రాణాధారం

కాలం ఒక చైతన్య స్రవంతి! ఊహకందకుండా పరిస్థితులు, పరిణామాలు పరుగులు తీస్తున్న యీ యుగంలో ఎప్పటికప్పుడు అన్నీ చిత్ర విచిత్రాల్లాగానే గోచరించడం చాలా సహజం. అనుకోని మార్పులు, కొత్త కొత్త ఆవిష్కారాలు కాలగమనంలో అంతర్భాగాలయ్యాయి.

మానవుడు కూడా మారుతున్నాడు_ కారణం సమాజం మారిపోయింది, జీవన విధానం కొత్త రూపురేఖలను సంతరించుకొన్నది.

ఈ సమాజంలో ఒక భాగం సినిమా రంగం. కాని, పరిణామాల స్రవంతిలో కాలం పరుగులు తీస్తున్నా, అంతేవేగంగా సినిమారంగం కూడా పరుగులు తీస్తోందా? ఈ ప్రశ్నకు సమాధానాలు ఏవైనా కావాలే అయినా, ఒక్కటి మాత్రం నిజం! సినిమా రంగంలో నిన్నటి పరిస్థితులు యీనాడు లేవు సినిమా రంగాన్ని మన అంతర్జాతీయ స్థాయిలో పరిశీలిస్తే, యీ రంగం ఎంతగానో మార్పు చెందినట్లు సుస్పష్టం అవుతుంది

ప్రధానంగా, ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందిన విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రభావం సినిమా రంగం మీద బాగా ప్రతిఫలించటం యీ రంగంలో రేయింబవలు కృషి చేస్తున్న కళా స్రష్టల మేధస్సుకు ప్రత్యక్ష నిదర్శనం. నిన్న మొన్నటి వరకు సినిమా, నాటక రంగాలు ఒకే మూసలో పోసినట్లు దేవీ సంప్రదాయ బద్ధంగాను, శాస్త్ర ప్రాచీనంగానువున్న యీ రంగాల్లో యింతటి బలవత్తరమైన మార్పులు కావటానికి ప్రధానమైన కారణం మన సాహితీ సంపదలే.

అంతేగాక, విజ్ఞానశాస్త్రం కూడా సామాన్యులలో బహుళ ప్రచారమయింది. విజ్ఞాన శాస్త్రంలో వుండే విభిన్న అంశాలను మనమూ, మనతరువాతి తరంవారు హైస్కూలు దశనుంచీ చదువుకొంటూవచ్చాం. అంతేగాక దేశవ్యాప్తంగాను, అంతర్జాతీయ స్థాయిలోను _ వివిధ భాషల్లో వెలువడే_ సైన్సు పత్రికలు ప్రజల్లో వుండే విజ్ఞాన శక్తిని మేల్కొలిపాయి. తరచుగా తయారయే సైన్సు డాక్యుమెంటరీ చిత్రాలుకూడా సైంటిఫిక్ ఫీచర్ ఫిల్ముల నిర్మాణానికి పూల బాటలు వేశాయి.

సాహిత్యానికి, విజ్ఞానశాస్త్రానికి తొలిత నుంచీ అవినాభావసంబంధం వున్నది. కొన్ని తరాల క్రితం, కొన్ని దశాబ్దాల క్రితం సాహితీవేత్తలు ఏ ఊహాలోకాల్లో అయితే మునిగిపోయి, వేటిని కలలు గన్నారో, వాటిని చదివి, ఆ ఊహాలను తన కృషిని జోడించి, విజ్ఞానశాస్త్రవేత్త, వాటిని వాస్తవాలుగా అనువదించి, తన ప్రతిభను చాటుకొంటున్నాడు.

రచన:

శ్రీ యం. మల్లికార్జునరావు

(చిత్ర దర్శకులు)

ఏమయినను, సినిమారంగంపై యింతటి బలవత్తరమయిన మార్పు రావడం మనందరికీ గర్వకారణం. ఒక దశలో మాంత్రికుల మాయాజాలాలు, రాకుమారైల మందహాసాలు _ అంతా "గారడీ"లా జరిగిపోయేది. ఈ నాడు ఆ అంశాలు కొంతలో కొంతయినా తగ్గి వాటిస్థానే "సైన్సు"కు అవకాశాన్ని యిచ్చాయి పిస్టల్స్, విష వాయువులు, సిగరెట్ లైట్స్‌లో ప్రేలుళ్లు కారు నంబర్ల మార్పిడీలు_ ఎన్నో కొత్త పద్ధతులు వెలుగులోకి వచ్చాయి. ఇవన్నీ మన రచయిత ఒకప్పుడు వూహించుకొన్నవే అదృష్ట వశాత్తు. ప్రేక్షకులకు యివి నచ్చటం వారు పదేపదే వీటినే కోరటం చిత్రరంగానికి శుభసూచకం.

ఈ ఆకస్మాత్తుగా వచ్చిన మార్పువలన మనకు కలిగే ప్రయోజనం చాలావుంది, "సైన్స్"కు మరొకపదం "వాస్తవికత" వైజ్ఞానిక అంశాలు మన చిత్రాల్లో వేళ్లు తన్నుకొంటున్నాయంటే, పరోక్షంలో 'వాస్తవికత'కు పట్టాభిషేకం జరుగుతోందన్నమాట. ప్రయోజనాత్మకమూ, మహోన్నతమూ అయిన సినీరంగంలో అభూత కల్పనల ప్రాముఖ్యత తగ్గి, వాస్తవికతకు యిలా అగ్రతాంబూలాలు లభిస్తున్నదంటే, చిత్రశ్రేయోభిలాషులయిన మనకు అంతకన్న ఏం కావాలి?

కాని, ప్రస్తుతం జరుగుతున్న కృషి చాలదు. "వాస్తవికత" మన చిత్రాల్లో యింకా బాగా ప్రతిబింబించాలి చిత్రంచూస్తున్నంతసేపు ప్రేక్షకుడు తన లాంటి పాత్రనే తెర మీద చూస్తున్నట్లు, తన చుట్టూ వున్న ప్రపంచమే తెర మీద కనపిస్తున్నట్లు భావించాలేగాని, అతనికి తెలియని వూహాలోకాల్లో సంచరించడం శ్రేయస్కరం కాదేమో!

ఈ బాధ్యతను యింకా గురుతరంగా నిర్వహించటానికి కృషి చేయవలసిన వారిలో రచయిత, విజ్ఞాన శాస్త్రవేత్తకూడా వుంటారు. దేశంలో "సైన్సు"ను దృష్టిలో వుంచుకొని వ్రాస్తున్న రచయితల సంఖ్య బాగా పెరిగిపోతుంది. అలాగే, యీ కోవకు చెందిన చిత్రాలనే ఎన్నుకొంటున్న దర్శకులూ వున్నారు.

"సైన్సు" అంశాలను వినియోగించుకోవటంలో కూడా నేర్పు వుంది. సినిమా అనేది ప్రధానంగా "కళ" అయినా అధిక సంఖ్యాకులకు యిదొక వినోదసాధనం గనుక, విజ్ఞాన వినోదాలను సమ్మేళనం చేసి. యీ కర్తవ్యాన్ని నెరవేర్చగలిగిన దర్శకుడు నిజంగా ధన్యజీవుడే.

వాస్తవికతకు ప్రధానంగా జీవం పోయవలసిన వ్యక్తి రచయిత. ఎంత వాస్తవంగా చెప్పగలుగుతాడో, అంతే కళాత్మకంగా చెప్పగలగాలి. ఆ భావపరంపరకు ప్రాణం పోసి, దానికి కొత్త రూపాన్ని యిచ్చే వ్యక్తి దర్శకుడు.

కళాత్మకచిత్రాలు గురించి చెప్పేప్పుడు తరచుగా అందరూ అడిగే ప్రశ్న: "కళ అంటే ఏమిటి అని"_ ఒక్క మాటలో చెప్పాలంటే అందమైన నిజాన్ని ఆహ్లాదకరంగా బలపరచే అబద్ధమే కళ. నిజం కంటే అబద్ధంలో ఆకర్షణ హెచ్చు. మానవ ధర్మం ప్రకారం నిజాన్ని మరుగు పరచలేం. కాని దాన్ని వినోదాత్మకంగా వివరించేందుకు కాస్త "అబద్ధాన్ని" జోడించవలసి వస్తుంది.

అందమైన ప్రకృతిని కుంచెతో చిత్రకారుడు చిత్రీకరిస్తాడు. అది ప్రకృతే అయినా, నిజమయిన ప్రకృతి కాదు. ప్రకృతికి ప్రతిరూపం మాత్రమే దాని పునఃప్రతిష్ఠ చేయగలిగిన కళాకారుడు నిజంగా ఆజన్మ కళాకారుడే. అయినా ఇందులో వాస్తవ, అవాస్తవాలు కలిసే వున్నాయి.

కాల ప్రవాహం ఆగదు. తన ప్రభావాన్ని చూపుతూ, అనర్గళంగా విజృంభిస్తూ పరవళ్లు తొక్కుతూ వుంటుంది పరిణామాలు ఎంత వేగంగా వస్తున్నాయో, రచయితలు కూడా అంతే వేగంతో తమ శైలి కూడా మార్చాలి. కథల్లోను, కథనంలోనూ కాలానికి అనుగుణ్యంగా మార్పులు రావాలి. ఒకప్పటివలె, రచయితలు విజ్ఞానవేత్తలకు మార్గదర్శకులు కావాలి. రచయితల్లో రాగల యీమార్పు నిజంగా ప్రేక్షకునికి వరప్రసాదమే అవుతుంది. కారణం అతను పొందగలిగే అనుభూతి.

ఇందుకు సంబంధించిన కృషి, మార్పు సినిమారంగంలో కూడా కనుపించటం ఎంతో సంతోషించదగ్గ విషయం.

ప్రాచీన పంథాతో వున్న రచనలకు, సన్నివేశాలకు, భావాలకు ప్రాధాన్యత క్షీణించి పోయింది. కాని, మనం దురదృష్టం కొద్దీ, మనకు, మన ప్రేక్షకులకు ఎలాంటి కథలు కావాలో మనమే తెలిసికొనలేని స్థితిలో పడిపోతున్నాం.

ఏమయినా, చలన చిత్ర రంగంలో_ ప్రత్యేకించి తెలుగులో_ ఒక నూతనాధ్యాయం ఆరంభం కావాలి. వాస్తవికత నిలువెల్లా ప్రతిబింబించాలి.

దానికి సామూహిక కృషి అవసరం; ఇంకలో చిన్నా, పెద్దా అంతా కళాకారులే రచయితలూ, విజ్ఞాన వేత్తలూ అంతా కళా స్రష్టలే,

కళా జీవి తన మనస్సు విప్పి చెప్పుకొన్నరోజునే దేశం గర్విస్తుంది. అదే శుభ దినం! ఆ రోజు రావాలి! తప్పక వస్తుంది కూడా!!

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

రుచికరమైన వంటకాలకు,
ఎల్లప్పుడూ వాడండి!

స్వస్తిక్ బ్రాండ్
మిర్చి పౌడర్

మేలిరకం మిరపకాయలతో తయారు
చేసిన నాణ్యమైన మిరపపొడి

స్వస్తిక్ మిర్చి స్టోర్
బేగంబజార్, హైదరాబాద్ (ఎ.పి.)
ఫోన్: 41677

(EDWIN)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్ ప్రాజెక్టుస్‌వింగ్. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు
శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ పోస్టు కర్నూల్ జిల్లా

టెండరు నోటీస్ నెం: టి పి/34/67

ఈ దిగువ అయిటములు సప్లయి చేయుటకు ప్రత్యేకముగా సీలు వేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి మెకానికల్ సర్కిల్ శ్రీశైలం ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు కుడి వైపునున్న వారి ఆఫీసులో తివి 6-9-1967 తేదీ సాయంకాలం గం॥ 3-00ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంకాలం గం॥ 4-00లకు తెరువబడును.

[illegible]	టి. పి. నెంబరు	సప్లయి వివరములు	ఎర్నెస్టుమని డిపోజిట్	టెండరు ఫారంల ఖరీదు
1.	టి. పి. నెం. 34-ఎ/67	బిట్సు, షెల్సు బేంజెస్ కాస్టింగ్సుతో సహా వగైరా డైమండ్ డ్రిల్లింగుకు వలయు సామానులు	రు 1,000/-	రు 5-15
2.	టి. పి. 34-బి/47	ప్రెషర్ గాజెస్, రబ్బరు సీల్సు వగైరా సామాన్లు గ్రౌటింగ్‌కు వలయు స్పేర్సు	రు 125/-	రు 5-15
3.	టి. పి. 34-సి/67	జి. ఐ. పైపు మరియు పైప్ ఫిట్టింగ్సు	రు 750/-	రు 5-15
4.	టి. పి. 34-డి/67	న్యూమాటిక్ రబ్బర్ హోసెస్ అనేక సైజులలో	రు 625/-	రు 5-15
5.	టి. పి. 34-ఇ/67	ఎనామిల్ కాపర్ వైర్ బైండింగ్ వైర్ లెదర్ ప్యాకింగ్ వగైరా చిల్లర అయిటములు మిన్‌లేనియస్‌టూల్సు	రు 625/-	రు 5-15

టెండర్ డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులు, పర్సనల్ అసిస్టెంట్, టుది సూపరింటెండింగ్ ఇంజనీర్ మెకానికల్ సర్కిల్, శ్రీశైలం పోస్టు శ్రీశైలం ప్రాజెక్టుపోస్టు కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, అని వ్రాసి పంపిపొందవచ్చును పైనుదహరించిన టెండర్ డాక్యుమెంట్లు ఖరీదు తిరిగి ఏ పరిస్థితిలోను వాపసు చెయ్యబడదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీశైలం ప్రాజెక్టు టౌన్‌షిప్‌లో, పే అండ్ అక్కౌంట్సు ఆఫీసర్‌గారి పేరకట్టి పొందిన చలానాను దరఖాస్తుతో జతపర్చవలెను మరొక విధంగా టెండరు ఫారముల ఖరీదు చెల్లించిన అంగీకరించబడదు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 24.8-1967 టెండరు డాక్యుమెంట్లు సప్లయి చేయుట దివి 23-8-67వ తేదీ అనంతరం ఆఫీసు పనిచేయు వేళలలో ఏ రోజునైనను సప్లయి చేయబడును

షరా: శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌గారి వద్ద రు 51,000/-ల స్టాండింగ్ డిపాజిట్ గలిగి బాండు వ్రాసి ఇచ్చిన టెండరర్లు నిర్ణయించబడిన ఎర్నస్టుమనీ డిపాజిట్‌లో 2/5 కట్టుటకు అనుమతించబడుదురు

సం॥ యన్. జి. మహదేవన్
7-8-67
సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి
మెకానికల్ సర్కిల్ శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ

మన చిత్రాలు- తీరుతెన్నులు

పత్రికా విలేకరులు తరచుగా వచ్చి ఇష్టాగోష్ఠి అని ఏవైనా రచనలని అడుగుతూ వుంటారు చెప్పవలసినదాని కన్న చెప్పిన దానికి మిన్నగా ఏమని చెప్పాలో వ్రాయాలో తెలియడం లేదు నేను ఎంతో కాలం నుంచి చెపుతున్నదే తిరిగి చెప్పవలసి వస్తున్నది ఇదంతా. సినిమాల గురించి అంటే తొలుత 1954లో ఢిల్లీలో జరిగిన "సెమినార్"లో నాటి సినిమారంగం స్థితిగతులు గురించి సంఘంపై దాని ప్రభావం గురించి ఎంతో హెచ్చరించాను ఫలితం ఏమాత్రం లేకపోయింది. అడపాతడపా అవే హెచ్చరికలు ఇప్పటి వరకు చేస్తూ వస్తున్నాను. పర్యవసానంగా కొందరు ఆత్మీయులకు విరోధినవుతున్నాను

శ్రీ బి. ఎన్. రెడ్డి

[సినీ డైరెక్టర్]

సాంఘిక జీవితంలో సగంపైన సినిమాలు ఆక్రమించి వున్నాయి తతిమా సగంకన్న తక్కువ భాగం పత్రికలు పరిపాలిస్తున్న మాట నిజం. ఈ పత్రికల పాత్రగురించి తరువాత యదార్థానికి సినిమాలకు ప్రచారశక్తి ఉన్నట్లుగా మరే సాధనానికి లేదు ఇంత ప్రబోధ బలం గల ప్రక్రియ మంచిని సాధించగలదు చెడునూ ప్రచారం చేయగలదు మనం మంచిని పెంచాలనుకునే వాళ్ళం మంచిని పంచుకోవాలనుకునే వాళ్ళం మన జాతీయతను సంప్రదాయాలను సంరక్షించుకోవాలనుకునే వాళ్ళం నైతిక బలం పెంపొందించుకోవాలనుకుంటాం మన కళా సంపద ఉత్తమోత్తమమైనదని ఉపన్యాసాలిస్తాం వీటితో పత్రికలు నింపేస్తాం అంతా బాగానే వుంది కాని జరుగుతున్నదేమిటి? మన సంప్రదాయాలా కనపడవు. వాటి స్థానంలోనే ప్రేక్షకుల మనస్సులను నిర్వీర్యంచేసే ఆకతాయి చిత్రాలే ఎక్కువ వస్తున్నాయి. ప్రజలలో దుర్బలత పెంచే సినిమాలు ఎక్కువైనాయి ఆరోగ్యాన్ని పెంచేవి ఆరోగ్యాన్ని ఇచ్చే ఎన్ని ఉన్నాయి? ఒక్కమాటలో చెప్పాలంటే నైతికంగా ఉద్ధరించడానికి బదులు పతన కారణం అవుతున్నాయి.

ఇది ఇలా వుండగా సినిమా "కళ" అనేవారున్నారు ఈ రంగంతో నాకుగల ముప్పయ్యేళ్ళ పరిచయాన్ని పురస్కరించుకుని ఇది పక్కా వ్యాపారం అంటాను నిర్మాతలకు డబ్బే కావాలి అంతకన్న మరేమి అక్కర్లేదు. దీనికోసం ప్రేక్షకుల బలహీనతలను గ్రహించి వాటిపై పెట్టుబడి పెడుతున్నారు అందులో విజయం సాధిస్తున్నారు. అంటే అటువంటి చిత్రాలు విజయవంతమవుతున్నాయన్నమాట పరిస్థితులు ఎలా వచ్చాయంటే మంచి చిత్రం అనే దానికి బాగా డబ్బు చేసుకున్నది అనుకోవలసి వస్తున్నది.

నిజం చెప్పాలంటే ప్రేక్షకులకు కావలసినవి ఇప్పుడు వస్తున్నటువంటి చిత్రాలేనేమో! లేకపోతే వీటికి ఇంత ఆదరణ ఎందుకు లభిస్తుంది? [illegible] ప్రజానుగం జన వాక్యంతు కర్తవ్యం అన్నట్లుగా తీస్తున్నారు జనం చూస్తున్నారు. కాని కావలసినది అది కాదే! ప్రేక్షకులను మంచిదోవలో పెట్టవలసిన బాధ్యత నిర్మాతలది వీరి దృక్పథం మారాలి ఇందులో ప్రభుత్వ ప్రమేయం చాలా కావాలి అంటే దేశంలో ఈ నాడు పదవిలో వున్న రాజకీయ వాది దేవుడు అతను [ఆయన] సర్వశక్తి సంపన్నుడు ఏమైనా చేయగలడు ఒకనాడు కోరికలు తీరాలంటే ప్రజలు నిజంగా భగవంతునికి మొక్కుబడులు చెల్లించుకుని ప్రార్థించేవారు కాని ఆ భగవంతుడు సృష్టించిన సమాజం ఎక్కని తీరు తెన్నులతో నడుస్తున్నదో లేదో చూసే ఓపిక కావాలి పదవిలోవున్న వారు ఇటువంటి సాంస్కృతిక కార్యకలాపాలనే చూసారా లేక తమ రాజకీయ సాగర మథనంలోనే సతమత మైపోతూవుంటారా నిజానికి వారికి అంత తీరికకూడా ఉన్నట్లు కనిపించదు కాకపోతే వస్తున్న చిత్రాల స్థాయి ఎలా వుంటున్నదో పలుకుబడిగల నాయకులు తరచు చూస్తూవుంటే ఇంత అధ్వాన్నంగా వుండదు. అంటే నూటికి నూరు చిత్రాలు ఇటువంటివనికాదు కొన్ని ప్రయోజనాత్మక చిత్రాలు వస్తున్నాయి చెదురుగా మంచివి వస్తున్నా ఆదరణలేదు గదా ఏమైనా చిత్రాలు నైతికస్థాయికి నిలవడం లేదని ఆవేదన పడుతున్నవారున్నారు గాని అంతా బాగానేవుంది అనుకునే పదవిలోవున్న ప్రభుత్వం ఏంచేస్తుంది మనం కళలను ఇతోధికంగా సంరక్షించుకుంటూ పెంపొందించుకోవాలనుకుంటున్నాము. ఇందుకే నేను ఎమ్. ఎల్. సి. గా వున్నరోజులలో కనీసం జిల్లాస్థాయిలో రవీంద్రభారతివంటి ప్రదర్శనా మందిరాలను ఏర్పరచాలని సూచించాను. అంత ఖర్చు పెట్టవలసిన పనిలేకుండా సూక్ష్మంలో వాలన్నాను, ఏమైనా రవీంద్రభారతి ఏర్పడింది. వ్యక్తిగతంగా నాకు ఎంతో ఆనందం అటువంటివి ప్రతి జిల్లాలోను ఏర్పడితే ఎంత బాగుంటుంది, వాటివలన ఆదాయం ఎంత వుంటుంది. ఎందరో జీవనోపాధిని ఏర్పరచుకున్న వారవుతారు.

సంప్రతం వస్తున్న చిత్రాలు చేస్తున్న [illegible] ఎటువంటిదైనా ప్రభుత్వం ఆజమాయిషి ఎట్లావున్నా కనీసం పత్రికలైనా బాధ్యతను సక్రమంగానిర్వహించడంలేదు. ఈ పత్రికలకు ఎవరి ఆదరణోకావాలి. సినిమాలుచూసి సమీక్షలు వ్రాసే పత్రికా విలేకరులకు ఎందరి అభిమానమో కావాలి అందుకోసం ఉన్నది ఉన్నట్లుగా వ్రాయక పోగా లేనిది ఉన్నట్లుగా వ్రాస్తూంటారు. విశ్లేషణాత్మకమైన విమర్శలు ఈ పత్రికలు చేయడంలేదు, మొత్తంమీద అందరూ కలిసి ఆశయాలు అయితే గొప్పగా వల్లిస్తారు. జరుగుతున్నది ఇది. మన పురోగతి ఎటు వెళుకోగాని మనగతిఇది. స్థితిఇది. ఉన్న ఈ స్థితిగతులను చూపించడం పత్రికా విలేకరుల విధి

ఏది ఏమైనా దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం (Cultural renaissance) రావాలి మనం వల్లించే ఆశయాలను సాధించాలి, అందుకు సమైక్యంగా చలనచిత్ర పరిశ్రమతో సంబంధం వున్నవారు, లేనివారు, ప్రభుత్వం, పత్రికలవారు ప్రజలు కృషిచేయాలి అందరం మంచిని చూదాం, మంచిని చేదాం, మంచినే పంచుకుందాం

36 ఏళ్ల తెలుగు సినిమాలో రాజకీయ చిత్రాల స్థితి

—శ్రీ బొమ్మకంటి సుబ్బారావు

36 సంవత్సరాల ఆంధ్ర చలనచిత్ర చరిత్రలో రాజకీయాలుదాదాపునిశ్శబ్దంగానే వున్నవనిపిస్తున్నది.

రాజకీయ చరిత్ర ప్రధానాంశంగాకల తెలుగు చిత్రాలు ఈ 36 సంవత్సరాలలో మూడు, నాలుగుకు మించి రాలేదు.

రాజకీయ ఉపాంగంకలు చిత్రాలయినా చాలా కొద్దిగానే వచ్చాయి

చరిత్ర, రాజకీయాలు జోడించబడిన చిత్రాలుకొన్నిచరిత్ర రాజకీయాలకలగాపులగం చెయ్యబడిన జానపద చిత్రాలు రెండు మూడుకు మించి రాలేదు.

సాంఘిక, చారిత్రక, పౌరాణిక, జానపద చిత్రాలలో రాజకీయాంశాలు రంగరించబడడమనేది బహుళా మన తెలుగు రంగంలోనే జరిగి వుంటుంది

కదిలే బొమ్మలకు మాటలు వచ్చిన రెండేళ్ళలోనే అనగా 1933లో ఒకటి కాదు రెండు రామదాసులు వచ్చాయి మళ్ళీ 1964లో నాగయ్య దాసు వచ్చారు. గోలకొండ నవాబుల చరిత్ర వాటిలో అంతో యింతో వుంది.

1942 పోతనలో, 1966 పోతనలో, వేమనలో, మల్లీశ్వరిలో, రెండు తెనాలి రామకృష్ణులలో, అలానేభోజ కాళిదాసులో, మహాకవి కాళిదాసులో, శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువులో, మహామంత్రి తిమ్మరుసు, విద్యారణ్య వంటి చిత్రాలలో మన తెలుగు పరిశ్రమ పరిమితులకు లోబడి చరిత్ర సాహిత్యం, భక్తి ప్రభావాలు చూచాము.

1947 పల్నాటియుద్ధం, 1965పల్నాటియుద్ధం, 1964 బొబ్బిలి యుద్ధం. ఇటీవలి మన చరిత్రను ఉడుతాభక్తి చిత్రించాయి.

సాంఘికాలలోను "రాజకీయ ప్రయోజనాలు" లక్షించబడ్డాయనడానికి 1939రైతుబిడ్డ, కొంతవరకు 1954 పెద్ద మనుషులు 1958 ఎత్తుకుపైఎత్తు నిదర్శనాలు.

మనం బ్రిటిష్ దాస్యంలో మగ్గినవారం కాంగ్రెసు నాయకత్వాన "అహింసా సమరం" సాగించినవారం 1962 [illegible]దుకు ఆ అహింసా సమరాన్ని చిత్రిస్తే 1949 మన దేశం అజ్ఞాతవాస సమరాన్ని కూడా వివరించింది 1941 లోనే మహాత్మగాంధీ జీవిత చరిత్ర చిత్రం వచ్చింది టంగుటూరి సూర్యకుమారి కన్నాంబ పాటలు పాడి దేశభక్తి చాటారు ఇవి మూడే పూర్తి ఆధునిక రాజకీయ చిత్రాలు.

మన స్వాతంత్ర్య సమరంలో సంఘసంస్కరణ ఒక ప్రధానాంశం కొన్ని చిత్రాలలో సంఘసంస్కరణ యత్నం జరగడం ముదావహం కొన్ని చిత్రాలలో కథలలో, పాటలలో, సన్నివేశాలలో సంఘసంస్కరణోద్దేశం వెలిబుచ్చారు. 1938 గృహలక్ష్మి, 1938 మాలపిల్ల, 1939 మళ్ళీపెళ్ళి, వరవిక్రయం, 1940 సుమంగళి ఈ కోవకు చెందాయి. 1958 పుట్టిల్లు వీరేశలింగం ఆత్మకు కొంతకు కొంత నిలిపింది.

స్వాతంత్ర్య సంసిద్ధి పిమ్మట వచ్చిన కొద్ది చిత్రాలలో స్వాతంత్ర్య సమరఘట్టాలను అంతర్నాటకాలుగానో, బుర్రకథలుగానో కొన్ని చిత్రాలలో చూపించారు. "ఆలుమగలు"లో అల్లూరి సీతారామరాజు అంతర్నాటకం చూపారు కాని సెన్సార్ వారి జోక్యం వల్ల క్షీర చరిత్రలో జల ప్రయోగం చాలా చాలా జరిగింది.

స్వాతంత్ర్య సంసిద్ధి పిమ్మట వచ్చిన చిత్రాలలో సమకాలిక రాజకీయాలను అక్కడక్కడ ప్రవేశ పెట్టిన సందర్భాలుకూడా ఉన్నాయి దేశద్రోహులు. పెళ్లినాటి ప్రమాణాలు ఇందుకు ఉదాహరణలు.

స్వతంత్రభారతంలో స్వతంత్రఆంధ్ర రాజకీయ చరిత్రను సంపూర్ణంగా చిత్రించిన ఏకైక చిత్రం ఎమ్. ఎల్. ఏ.

చైనా, పాకిస్తాన్‌లతో పోరాటాలు జరిగిన మీదట రాజకీయాలకంటె గూఢచారులకు సినిమాలో ప్రాధాన్యం వచ్చింది. గూఢచారి 116 మంచి బాణీయే వేశాడు.

ఈ సంవత్సరం చిత్రాలలో ఆ [illegible] వర్షాల స్వాతంత్ర్య సమరం అంతో యింతో చూపించబడింది "సత్యమే జయం"లో,

ఈ చిత్రాలన్నింటి సారథులను, పైన పేర్కొనలేక పోయినప్పటికీ మన స్వాతంత్ర్య చరిత్రకు, రాజకీయ వైభవానికి ఉడుతాభక్తి సేవచేసిన ఇతర చిత్ర సారథులను

[మిగతా 16వ పేజీలో]

★ తారాపథంలో తళతళలు ★

నవ్వకపోతే...

★ రేలంగి వెంకటరామయ్య

ఆనందంతో హాయిగా బతికిన నాలుగునాళ్ళు కులాసాగా బతకాలని అందరూ అనుకుంటారు కష్టాలకు కుంగిపోకుండా వుండడమే ఆనందమంటే అంతేగాని ప్రత్యేకించి వేరే సంతోషమంటూ లేదు. అయితే ఈ కష్టాలకు అతీతంగా ఎట్లా జీవించాలి అన్నది ప్రశ్న దీనికొక చిట్కా వుంది అప్పుడు నన్ను తలుచుకోండి నవ్వురాకపోతే నేను నవ్వుతాను అప్పటికీ మీకు నవ్వురాకపోతే పెద్దొట్టు.

అసలు నవ్వాలి అన్న సిద్ధాంతం ఏర్పరచుకోవాలేగాని ఈ ప్రపంచాన్ని చూస్తే నవ్వురాదూ! ఆదరా బాదరాగా ముక్కునోటా తింటూ ఒక మెతుకు ముక్కుకు అంటించుకుని ఆఫీసుకు పరుగెత్తే పెద్దన్నయ్యను గాని "ఫాషన్" పేరుతో కొమ్ములు మొలిచినట్టుగా సిగముడి వేసుకునే చెల్లెమ్మనుగాని చూసినప్పుడు నవ్వెందుకురాదు చెప్పండి ఈ నవ్వు దుర్బుద్ధితో పుట్టకూడదు వాళ్ళని చూసి మీరు నవ్వారనుకోండి వాళ్ళు మిమ్మల్ని చూసి నవ్వినప్పుడు ఓర్చుకోగలిగినపుడే నవ్వులు నవ్వులవుతాయి లేకపోతే నవ్వులే.

తను నవ్వుతూ ఎదుటి వాళ్ళను నవ్వించుతూ ఉండేవాడు చాలా గొప్పవాడు ఎందుకంటే తాత్కాలికంగా అయినా ఎదుటివాళ్ళ కష్టాలను మరిపించగలుగుతున్నాడు అటువంటివాడు ఇంటికొకడు ఉంటే ఎంతో బాగుంటుంది కదూ!

నవ్వు వేదాంతం చెబుతున్నాను ఇది చదివి ఎగతాళిగా నవ్విన నేనెంతో ధన్యుణ్ణి.

జీవితంలో నిజం చెప్పాలంటే సంతోషం పాలు తక్కువే, కారణం మరేంలేదు కామ క్రోధ లోభ మద మాత్సర్యాలన్నారే ఇవన్నీ ఏదో ఒకరూపం పొంది ఏడిపించక మానవు. అప్పుడే నవ్వగలగాలి ఎట్లాగు అంటే ఉదాహరణ చెబుతా, ఒకసారి నేనెంతో బాగా ఏడవాల్సివచ్చింది. అది మా నాయనగారు ఈ లోకం వదిలి నన్ను ఒంటరిచేసినపుడు ఒక్కసారి గుండె బావురు మంది అయినా అందరినీ నవ్వించే నేను ఏడవ కూడదనుకున్నాను ఆ ఏడుపేదో ఏడిచేసి అక్కడి నుంచి తప్పుకున్నాను ఎవరైనా సానుభూతితో ప్రస్తావించినపుడు మామూలుగానే సమాధానం చెప్పేవాడిని. ఇంతకూ చెప్పొచ్చేదేమిటంటే మనకు బాధ కలిగించే వాతావరణం నుంచి తప్పుకోవాలి అలాగే ఇతరులకు బాధ కలిగించకుండా చూడవచ్చు.

లోలోపల ఎంత బాధవున్నా దిగమింగుకుని మనస్సుకి కాస్త ఆహ్లాదం కలిగించే ఏ సంఘంలోనో తిరిగితే చాలా మంచిది ఏదో కష్టం కలుగవచ్చు జీవితంలో ఆ మాత్రానికే కుంగిపోతామా? ఒక్క చిన్న కష్టానికి లొంగిపోయి మన ప్రతిభను చంపుకుంటామా? తప్పుకదూ! మన వలన ఇతరులకు మేలు కలగాలంటే మనం ఆనందంగా వుంటూ కష్టాలకు విరిగిపోకుండా వుంటేచాలు వయస్సు వస్తున్న కొద్దీ అనుభవాలు పెరుగుతున్న కొద్దీ బ్రతుకులో ఆనందం అడుగంటిపోవచ్చును, దాని బారినుండి తేరుకోవాలంటే కొంత తాత్వికదృష్టికూడా అవసరమే. అంతకన్న మించి సాధనకూడా కావాలి. జీవితాల్లో చిచ్చు చాలావరకు సజీవ వ్యక్తుల వలననే కలుగుతుంది. ఆ మంటలతో మండిపోకుండా అటువంటి వ్యక్తులను చూసి నవ్వడం మనలో వున్న దౌర్బల్యాన్ని చూసి నవ్వుకోవడం_ ఈ రెండూ చేస్తే చాలు మన బ్రతుకులు ఎంత చల్లగా వుంటాయి!! అంటే క్షమాగుణం చాలా అవసరం అన్నమాట ఇదంతా మన స్వంత బతుకుల గోలకాదు సుమండీ_ సమాజ జీవితం గోలకూడా వుంది.

దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్నాడాయన. దేశాలని పాలించేవారుకూడా మనుషులే. అందరికీ ఎన్ని బలహీనతలు ఉన్నాయో పరిపాలకులకుకూడా వున్నాయి. వాళ్ళ ఉద్రేకాలు అమితమైతే దేశాలు శకాలే నాశనమవుతాయి. ఒక సంస్థనుగాని దేశాన్నిగాని పరిపాలించేవాళ్ళు ఎప్పుడూ నవ్వుతూ నవ్వించగలిగే వాళ్ళయితే ఎటువంటి ఒడుదుడుకులు ఉండవు. ఒక్క విషయం ఆలోచించండి. యుద్ధాలు ఎందుకు వస్తుంటాయి? ద్వేషం, భయం, జుగుప్స, అసూయ, జాత్యహంకారం...ఇవన్నీ ఉద్రేకాలని పెంచాయి. వాటికి లొంగిపోయి "అల్టిమేటమ్" ఇచ్చే మానవ మారణానికి కారకులయ్యారు దుష్టులు. ఆడదానికోసం ఒకడు యుద్ధం చేసే మనిషి చెవికోసం మరొకడు యుద్ధం చేశాడు, యుద్ధం ప్రకటించబోయే ఆదుర్దా ముహూర్తంలో ఆ నాయకుడు పక్కన నేనుంటే యుద్ధమే వచ్చేది కాదు. పొట్ట చెక్కలయ్యేటట్టు, చచ్చేటట్టు నవ్వించేవాణ్ణి (నిజంగా నావలననే నవ్వగలిగి నవ్వు వల్లనే పొట్టపగిలి వాడు చచ్చిపోతే నేనే గెలిచినట్టుకదూ! మానవాళికి మహాఘోరం జరిగినట్టుకదూ! ఆ సరదాలో యుద్ధానికి అల్టిమేటమ్ వుండదు పాడూ వుండదు. నిజం చెప్పనా ఇప్పటికి ప్రపంచంలో ఎన్నిసార్లు యుద్ధం ప్రకటింపబడిందో అన్నిసార్లు ఆ సందర్భాలలో నావంటి వాళ్ళు లేకపోవడమే దురదృష్టం.

పూర్వం మహారాజులుగారి మానసం ఉల్లాసంగా వుంచేందుకు ఆస్థాన విదూషకులు ఉండేవాళ్ళు వాళ్ళవలన రాజుగారికే కాదు లాభం మానవాళికే మహాలాభం వీరబల్ వలననే అక్బర్ ఆనందించేవాడు ఆయన కథలు చెప్పుకుంటూ ఇప్పటికీ మనమందరం కష్టాలు మరచిపోతున్నాం తెనాలి రామలింగడు మహాకవే కాదు_ఒక వికంగా రాయలుగారిని ఆనందపరచిన మహానుభావుడు ఆయన పుణ్యమా అని ఇప్పటికీమనమందరం నవ్వుకుంటున్నాము నా ఉద్దేశ్యంలో నాగరకమైన ఏదేశ ప్రభుత్వమైనా ముఖ్యనాయకులకు ఆంతరంగిక కార్యదర్శిని ఏర్పరచినట్లే ఒక విదూషకుని కూడా ఏర్పరచి తీరాలి. దీనివలన అనవసరమైన ఉద్రిక్త పరిస్థితులు సంక్షోభం తెచ్చిపెట్టే చర్చలు జరగవు జాతీయంగాను అంతర్జాతీయంగాను అవాంఛనీయ పరిస్థితులు నాయకుల ఉద్రేకాలు (Embalance of mind)కారణంగా కలగవు కాని మన కల్చర్ చాలా వరకు మరచిపోయిన మంచి విషయాలలో ఉల్లాసం (humer) ప్రాధాన్యత అది లోపించిననాడు జీవితాల్లో విషాదం ఆరంభమవుతుంది దీనికే మహాత్ముడు చాలా ప్రాధాన్యత ఇచ్చాడు,

వెనకంటికి ఒక మహానాయకుడు ఒకనిపై కోపం వచ్చి మహోద్రేకంతో "అతన్ని కూల్చివేస్తా" (I will knock him down) అన్నాడుట; దానికి సమాధానంగా మహాత్ముడు "వెంటనే అతనికి ప్రథమ చికిత్స చేస్తా" (when i will render him the First-aid) అన్నాడుట ఆ మాటలో ఎంత సరసత్వం వుంది! ఎంత మానవత్వం వున్నదీ!! అంతే అంతలో ఆ కోపం పటాపంచలు అయింది. పక పకా నవ్వుకున్నారు.

జీవితంలో "హ్యూమర్"కు ఎంత ప్రాధాన్యత వున్నదో మన మహానాయకుల జీవితాలను తలుచుకుంటే అర్థమవుతుంది. ఆలోచించకుండా సమయస్ఫూర్తిగా సమాధానం చెప్పే నేర్పు ఏ కొద్ది మందికో వుంటుంది. అందువలన పెద్ద పెద్ద ప్రమాదాలు తప్పడమే కాదు కర్తవ్యాన్ని మరచిపోయిన వాళ్ళకు ప్రబోధం కూడా చేసినట్లవుతుంది వెనకంటికి ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు ఒక కోర్టులో వాదిస్తున్నారు. జడ్జీగారు హాయిగా "హిజ్ మెజెస్టీస్ ఛెయిర్"లో నిద్రపోతున్నారు. పంతులుగారికి కోపం వచ్చింది అంతలోనే ఒక్క కునుకు తీసిన జడ్జీగారు మేలుకుని "అః ఇప్పుడు మనం ఎక్కడున్నాం మిస్టర్ ప్రకాశం?" అన్నారు, ఆయన అభిప్రాయం వాదన ఏ సంఘటన ఏ సందర్భంలో వున్నదీ అని ఆంధ్ర కేసరికి గొప్ప అవకాశం వచ్చింది తడుముకోకుండా "మనం కోర్టులోఉన్నాంసార్"_ అన్నారు. అందరూ ఆ చమత్కారానికి పగలబడి నవ్వినా అందులో కర్తవ్య బోధ కూడా లేక పోలేదు.

యదార్థం చెప్పాలంటే నవ్వవలసిన అవసరం ఒక సర్కస్ లోనే కనిపిస్తుంది సర్కస్‌లో జరిగే పనులు సామాన్యమైనవి కావుగదా, ప్రేక్షకుల మనస్సులపై ఎంతో ఒత్తిడిని తెచ్చేవి నరాలకు బిగింపు (Tension) తెచ్చేవి ఎన్నెన్నో వుంటాయి ఏకధాటిగా ప్రేక్షకులు ఆ పనులన్నీ చూస్తే ఎందరు తట్టుకోగలరు? నరాల బలహీనత కలవారు బెదిరిపోయే అవకాశం చాలావుంది అందుకే ఒక బఫూన్ వుంటాడు అడపా తడపా ప్రేక్షకుల మనస్సులను తప్పించి వైవిధ్యం చూపించి, ఉత్తేజం కలిగించడం అతని ధర్మం అందుకోసం అతను ఎవరూ చేయని పనులు చేస్తూవుంటాడు. జాగ్రత్తగా పరిశీలించిచూస్తే ఒకరహస్యంవుంది. సామాన్యంగా అందరూ చేసే పనులుకాకుండా విలక్షణంగా ఎవరు ఏపని చేసినా మాట్లాడినా నవ్వువస్తుంది. అందుకే వీలైతే బఫూన్ కాళ్ళతో అన్నంతింటాడు. చేతులపై నడుస్తాడు.

అనగనగా మనకథ

★ఎన్. టి. రామారావు

మా గురుదేవులు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఒకప్పుడు కోప్పడి మరీచెప్పారు. "మగువ వేషం వేసినా మగతనమే కావాలిరా బాబూ..." అని... చెప్పడమే కాదుచేయించారు, "రాచమల్లునియుద్ధ శాసనం" అనే నాటకంలో నాగమ్మ వేషం వేయించారు.

నమ్మండి... నవ్వండి... మీసమువున మగమూతికి... మీసంతోనేవేశాను నాగమ్మ వేషం, అదినన్నని మీసం... తిన్నగా కనపడలేదు ఆమాట కొస్తే మీసంలో అనేక ఔచిత్యాలున్నాయి కూడాను,

అనగనగా యన్. టి. రామారావు అనే నాకథ అదుగో అట్లా మొదలైంది,

చదువు చెప్పిన గురువులే రంగువేయించారు. హస్తవాసి గొప్పదైతే అందువల్ల అబ్బిందివిద్యైనాఅదృష్టవంతమే అవుతుందిమరి.

పురాణ గాథలన్నీ నాటకీయతతో సవసవలాడడం వల్ల నాకు వాటినన్నిటినీ చిత్రీకరించాలని ఆశ అన్నిలో కొన్ని నేను చేపట్టి చిత్రీకరించాను.

రావణుడు, దుర్యోధనుడు, భీముడు, అర్జునుడు, రాముడు, కృష్ణుడు ఎన్నో పాత్రలు ఎందుకు ధరించాను? ఆ వేషాలు వేయడానికి "పర్సనాలిటీ" ఉండగానే సరికాదు. అర్జున పాత్ర అయినా, దుర్జన పాత్ర అయినా అందులో రసపోషణకు, ప్రతిభా ప్రదర్శనకు ఉన్న అవకాశం చాలా ఎక్కువ.

రావణుని రసలాలస, దుర్యోధనునిఅభిమానం. అర్జునుని శృంగార వీరత్వం, రాముని రమణీయపత్నీ వ్రతత్వం, కృష్ణుని లీలామానుషం గమనించినప్పుడు నటుడుగా రాణించాలని ఆశించే ఏవ్యక్తి శక్తిగా మారడు? ఆయా పాత్రలు ధరించి తరించడు?

హాలీవుడ్‌లో సిసిల్ బి. డిమిల్లీ వంటి మహనీయుల దర్శకత్వంలో యుల్ బ్రిన్నర్ వంటి మహానటులుచరిత్రాత్మకము, పౌరాణికము అయిన గొప్ప పాత్రలు పోషించి సుప్రసిద్ధులు కాలేదా?

రససిద్ధులుగా నటులు ఉదాత్తమైన పాత్రలను నటించినప్పుడే కాగలరని నా అభిప్రాయము, అభిలాష నాకు చిరకాలంగా ఉండడం వల్లనే నేను "అల్లూరి సీతారామరాజు" వంటి చిత్రాలు తీయవలెనని సంకల్పించాను. ఆ సంకల్పానికి నేటికీ వికల్పం కలుగలేదు.

మహనీయులైన వ్యక్తుల పాత్రలను ధరించేటప్పుడు నటుడు చేసే సాధనమే తపస్సు రావణ పాత్రధారణ సమయంలో నేను శారీరకంగా కూడా మారిపోయాను.

ఇంతకూ... దేవునిదయవల్ల నేను కళారంగంలో విద్యార్థి తత్వాన్ని వదలలేనందువల్లనే కొన్ని నిష్ఠలు, నియమాలు ఏర్పరచుకున్నాను,

నేను నిద్రలేవడం కోడికంటెముందు తెల్లవారు జామున 3_30కు నేనునిద్రలేచి శరీర వ్యాయామంచేసి ఆటుతర్వాత దైనందిన కార్యక్రమాలకు దిగుతాను, నాటినుంచీ నేటివరకు ఎదిగిన మేటి నటుడినే అయినా స్టూడియోలకు సకాలంలో వెళ్ళడం ఇప్పటికీ జరుగుతునే వుంది. సిగరెట్ అనేది కాల్చను ఇతరులు యిచ్చే పెద్దల కులాసాలో పాలు పంచుకొనడానికి ఏదో అంతే.

ఈ నాటికీ మరి ఆత్మస్తుతి అని మీరనకుండా వుంటే "మంచి పిల్లవాడు వేకువనే నిదురలేచును" అన్న పద్ధతిలో నా జీవితయాత్ర సాగుతున్నది,

నటనపట్ల శ్రద్ధ - ఇది చిన్న విషయం కాదు, డిలీప్ వంటి మహానటులు అలసిపోయి ఆవేశం ప్రకటించాలంటే స్టూడియోలలో నాలుగు ఫర్లాంగులు పరుగెత్తి వెంటనే "సెట్" మీదకు వచ్చి ఆవేశపూరితమైన డైలాగులు నాలుగు చెప్పిన సంఘటనలున్నాయి. అందులో కొందరు ఆవేశించినట్లు కృత్రిమత ఏమీలేదు. శ్రద్ధ ఉంది, సాధన ఉంది.

అయితే సాధనలో వివిధ మార్గాలున్నాయి ఎవరి మార్గం వారిది.

నా మార్గం ఎటువంటిదో మీకు మళ్ళీ నేను చెప్పవలసినపనిలేదు.